ఇంటర్‌నెట్‌లో
'ఇంద్రప్రభ'
www.indraprabha.com
వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
73864 93385
email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక
# ఇంద్రప్రభ
నిజం మా ఆయుధం



## విలేకరులు కావలెను

ఇంద్రప్రభ దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385



: Published at karimnagar, Circulated in: Telangana | శుక్రవారం 14-08-2026 సంపుటి : 16, సంచిక :60 | పేజీలు. 8, వెల రూ. 3


# తెలంగాణలో బీసీ మహిళలకు ఉచిత ఆటోమేటెడ్ కుట్టుమిషన్లు

## : పొన్నం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద, నిరుద్యోగ బీసీ మహిళల ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక పథకాన్ని ప్రారంభించింది. బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీతో ఉచితంగా ఆటోమేటెడ్ కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 1,000 మిషన్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,19,000 మంది బీసీ మహిళలకు ఈ కుట్టుమిషన్లను అందజేస్తారు. లబ్ధిదారులపై పైసా ఆర్థిక భారం పడకుండా రూపాయి కూడా తీసుకోకుండా 100 శాతం సబ్సిడీతో వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అధునాతన ఆటోమేటిక్ మిషన్ల ప్రత్యేకతలుసాంప్రదాయ చేతి కుట్టు మిషన్ల కంటే వేగంగా, తక్కువ శ్రమతో ఎక్కువ దుస్తులు కుట్టడానికి అనువుగా ఉండే ఆటోమేటిక్ (ఎలక్ట్రిక్) కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నారు. ఇవి సమయాన్ని ఆదా చేయడంతో పాటు మహిళల శ్రమను తగ్గిస్తాయి. నాణ్యమైన క్వాలిటీతో తక్కువ సమయంలో ఎక్కువ ఆర్డర్లు పూర్తి చేయడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయి. మహిళలను కేవలం పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, తమ కాళ్లపై తాము నిలబడేలా ఉపాధి కల్పించి



భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా (జుత్‌తీవజూతీవఅవబతీం) తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. మహిళలు ఇంటి వద్దనే టైలరింగ్ బిజినెస్ ద్వారా నిలకడైన ఆదాయం పొందుతూ తమ కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవచ్చని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి:

### జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు

**ఓటరు నమోదు వివరాలు బహిర్గతం చేయాలి:**

### గాజంగి నందయ్య



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13డిసీసీ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ కు సంబంధించిన జగిత్యాల జిల్లా పూర్తి సమాచారాన్ని వెల్లడించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంతో పాటు జగిత్యాల జిల్లాలో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది ఓటర్లు నమోదు చేసుకున్నారు, ఓటరు నమోదు ప్రక్రియ ఎంత శాతం పూర్తయింది, ఇంకా ఎంతమేర నమోదు ప్రక్రియ కొనసాగాల్సి ఉంది అనే వివరాలను పూర్తిస్థాయిలో వెల్లడించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన జిల్లావారీ, నియోజకవర్గాల వారీగా పూర్తి సమాచారాన్ని పారదర్శకంగా తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముకేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో నాయకుల ఎంపిక

### సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

కరీంనగర్ 12 ఆగస్టు . ఇంద్రప్రభ:చొప్పదండి మండలంలోని ఇంగ్లీష్ మీడియం సిద్ధార్థ హై స్కూల్లో వివిధ హౌస్ విభాగాలకు చెందిన విద్యార్థి నాయకులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి కి వివిధ హౌస్ విభాగాలకు చెందిన విద్యార్థులు సాదర స్వాగతాన్ని పలికారు. అనంతరం చైర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అంద జేసి, వారిని అభినందించారు. గత విద్యా సంవత్సరం అన్ని రకాల పరీక్షలలో మంచి మార్కులు సంపాదించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కును అందజేశారు. దీనితోపాటు మంచి ప్రతి భను కనబరిచిన విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును అందజేశారు.



# రైతులకు ఎరువుల కొరత రాకుండా పకడ్బందీ చర్యలు

## బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా -ఇంద్రప్రభ ప్రతినిధి :ఆదిలాబాద్ జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ పరిధిలోని యూరియా గోదామును, యూరియా బుకింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాములోని యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ వివరాలను పరిశీలించారు. అనంతరం యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతుల నమోదు, బుకింగ్, పంపిణీ ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. రైతులకు సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువులను ఎంఆర్‌పీకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఎరువుల సరఫరాలో అంతరాయం లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పరిశీలనలో పీఏసీఎస్ సిబ్బంది పూర్ణచందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న పెద్ద చెట్టు మొద్దులను తొలగించిన ఏఎస్ఐ రాజిరెడ్డి

ఇంద్ర ప్రభ పాలకుర్తి ఆగస్టు 13 పాలకుర్తి మండలం విష్ణుపురం గ్రామంలో మూలమలుపు వద్ద రోడ్డుపై పెద్ద చెట్టు విరిగి రోడ్డుపై పడి వచ్చిపోయే వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు పడుతుండడం గమనించిన ఏఎస్ఐ రాజిరెడ్డి కానిస్టేబుల్ రాజ్ కుమార్ నైట్ రౌండ్ ఆఫీసర్ గా



దేవురుప్పుల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పాలకుర్తి తిరిగి వస్తుండగా విష్ణుపురం మూలమలుపు వద్ద ఒక పెద్ద భారీ వృక్షం రోడ్డుపై పడి ఉండడం గమనించిన పాలకుర్తి ఏ ఎస్ ఐ రాజిరెడ్డి , కానిస్టేబుల్ రాజ్ కుమార్ సహకారంతో రోడ్డుపై అడ్డుగా పడి ఉన్న భారీ వృక్షాన్ని తొలగించినారు. ఈ సందర్భంగా పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్ఐ పవన్ కుమార్ ఏ ఎస్ ఐ రాజిరెడ్డి వికలాంగుడు అయినప్పటికీ తన వృత్తి ధర్మాన్ని పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించినందుకు ఏఎస్ఐ రాజిరెడ్డిని కానిస్టేబుల్ రాజ్ కుమార్ లను అభినందించారు

## జంతర్ మంతర్ లో జర్నలిస్టుల ధర్నాకు కేంద్రం స్పందన

### టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై చర్యలు ప్రారంభం

**-ప్రెస్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార,ప్రసారాల శాఖ లేఖ**



TELANGANA WORKING JOURNALIST'S FEDERATION (TWJF)

రాజన్న సిరిసిల్ల , ఆగస్టు 12, ఇంద్రప్రభ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జూలై 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన జర్నలిస్టుల ధర్నా పై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రం పై చర్యలు ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత,చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానమంత్రి కార్యాలయానికి వినతిపత్రం సమర్పించింది. ఈ వినతి పత్రంలో అక్రెడేటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రైల్వే ఛార్జీ రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యకు చట్టపరమైన పరిష్కారం, స్వతంత్ర నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించడం/సవరణలు చేయడం, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ఉద్యోగులకు రక్షణ, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతిపై నంబరుతో జూలై 28న ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అంశాన్ని పరిశీలించేందుకు మీడియా యూనిట్ సెల్--×కి బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో నమోదైంది. మరో కీలక పరిణామంగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 2026 ఆగస్టు 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కార్యదర్శికి అధికారిక లేఖ జారీ అయింది. టీడబ్ల్యూజేఎఫ్ తరఫున సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదు ను ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకుని, ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది. తమ విజ్ఞప్తి మేరకు రైల్వే రాయితీ విషయం పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

# భాగ్యనగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

హైదరాబాద్ నగరంలోని పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక అడుగు వేసింది. క్యూర్ పరిధిలోని పదహారు నియోజకవర్గాల్లో తొలి విడతగా చేపట్టనున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్పల్లిలో శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా అత్యంత పేద కుటుంబాలకు ఆధునిక వసతులతో కూడిన బహుళ అంతస్తుల భవనాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని పట్టణ ప్రాంత నివాసితులకు శాశ్వత ప్రాతిపదికన గృహ వసతి లభిస్తుంది. నగరంలో పెరుగుతున్న జనసాంద్రత స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను సద్వినియోగం చేస్తూ ఈ అత్యాధునిక గృహ సముదాయాలను నిర్మిస్తున్నారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో మంత్రులు అధికారులు ఈ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సొంత ఇల్లు లేని ప్రతి అర్హుడైన పేదవాడికి అండగా నిలవాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పథకాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే లక్ష ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈ మహా యజ్ఞం వల్ల హైదరాబాద్ మహానగరంలో నివసించే నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన భరోసా కలుగుతుంది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ ప్రాజెక్టులో లబ్ధిదారులకు కేవలం ఇల్లు మాత్రమే కాకుండా విలువైన భూమిలో కూడా పూర్తి హక్కు కల్పిస్తున్నారు. ప్రతి లబ్ధిదారుడికి అన్ డివైడెడ్ షేర్ కింద ఇరవై నుంచి ఇరవై ఐదు గజాల స్థలాన్ని అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయనున్నారు. నగరంలో విపరీతంగా పెరిగిన భూముల ధరలరీత్యా ఈ స్థలం విలువ లక్షల్లో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కూకట్పల్లి




ప్రాంతంలో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంలో నాలుగు భారీ టవర్లను నిర్మించి మొత్తం నాలుగు వందల ఎనభై కుటుంబాలకు ఆవాసం కల్పిస్తున్నారు. ఒక్కో టవర్ లో నూట ఇరవై ఫ్లాట్లు ఉండేలా అన్ని రకాల మౌలిక వసతులతో కూడిన ప్లాన్ తయారు చేశారు. ఈ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో ఎటువంటి పైరవీలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా లక్కీడిప్ విధానాన్ని అనుసరిస్తున్నారు. అర్హులైన పేదలను ఎలాంటి పక్షపాతం లేకుండా ఎంపిక చేసి లాటరీ పద్ధతి ద్వారా ఇళ్లను కేటాయిస్తున్నారు. ఈ వినూత్న విధానం వల్ల నిజమైన పేదవారికి మాత్రమే ప్రభుత్వ ఫలాలు నేరుగా అందుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల సమర్థవంతమైన వినియోగం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చాలనే ప్రభుత్వ ఆశయం ఈ ప్రాజెక్టు ద్వారా విజయవంతంగా నెరవేరుతోంది. ఈ గృహ సముదాయాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నిండటంతో పాటు వారి ఆత్మగౌరవం మరింత పెరుగుతుంది.

# భూమి పూజ



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 3.50 లక్షలతో ప్రహరీ గోడ,5లక్షలతో కిచెన్ షెడ్ నిర్మాణం ,4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం పనులకు,గ్రామంలో 6లక్షలతో సీసీ రోడ్డు,4 లక్షలతో అంగన్వాడి భవన మరమ్మత్తు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. అల్లిపూర్ గ్రామ విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగాసన,అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచగా వారిని అభినందించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారి చేతుల మీదుగా కిష్టం పేట మాజీ సర్పంచ్ తంగేళ్ళ రమేష్ గారి తండ్రి స్మారకార్థం రాయికల్ లయన్స్ క్లబ్ కి ఫ్రీజర్ ను అందజేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి,సర్పంచ్ గౌతమి వెంకటేష్, పాక్స్ చైర్మెన్ రాజలింగం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం ఏ ముఖీద్,జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు,గ్రామ మండల నాయకులు,సర్పంచులు,అధికారులు ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ ల అందజేత



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 రాయికల్ పట్టణ మరియు మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల 60 వేల రూపాయల విలువ గల చెక్కులను రాయికల్ గుడేటి రెడ్డి సంఘంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి క్షేత్రం అభివృద్ధితో మారనున్న రూపురేఖలు..

## కుంభమేళా తరహాలో పుష్కరాలు నిర్వహిస్తాం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ధర్మపురి క్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ధర్మపురి రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురి 15వ వార్డు అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి పట్టణంలోని వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ధర్మపురిలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవన నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. మరో రెండు అంతస్తులు విద్యార్థుల చదువు కావలసిన ఏర్పాట్లు చేస్తామని మంత్రి వివరించారు. ధర్మపురి క్షేత్రం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రూ.117 కోట్లు కేటాయించగా ఇందులో ధర్మపురిలో రూ. 37 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వీటితోపాటు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 15 కోట్లతో పాటు అమృత పథకం ద్వారా నిధులు సాధించి ధర్మపురి లో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ధర్మపురి క్షేత్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ధర్మపురి రూపురేఖలు మారనున్న ట్లు మంత్రి వివరించారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ తోపాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# విద్యుత్ దీపాలు వెలిగించండి



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 మున్సిపల్ చేర్మెన్ గారికి కాభ్రస్థాన్ లో విద్యుత్ దీపాలు వెలుగడం లేదని గత, 3 నెలలుగా ఇబ్బంది పడున్నామని రాయికల్ మున్సిపల్ చేర్మెన్ కట్కామ్ రవీందర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే స్పందించి నూతనా లైట్ లు కొనుగోలు చేయమని సంబంధిత అధికారులకి తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో 12 వార్డ్ కౌన్సిలర్ ధర్మపురి మాజీద్ కమిటీ సభ్యులు కో అప్సన్ సభ్యులు ఇర్ఫాల్ అలీ.. మంజూరు.. కమిటీ సభ్యులు ఎస నయిమ్.ఫయాజ్. రసూల్.. కాంట్రాక్టర్ అనిల్ వున్నారు...పాల్గొన్నారు.. తక్షణమే స్పందించిన చేర్మెన్ గారికి ధన్యవాదములు తెలిపారు

## గర్శకుర్తి మండల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




గంగాధర, ఆగస్టు 13 (ఇంద్ర ప్రభ): గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. గర్శకుర్తిని భవిష్యత్తులో ప్రత్యేక చేనేత హబ్‌గా అభివృద్ధి చేసి, స్థానిక చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు, ఆర్థిక చేయూత అందేలా కృషి చేస్తామని తెలిపారు.గురువారం గర్శకుర్తి గ్రామానికి చెందిన ప్రజలు గంగాధరలోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ దశాబ్ద కాలంగా ఉందని, గ్రామ జనాభా, భౌగోళిక పరిస్థితులు, చేనేత రంగంలో గ్రామానికి ఉన్న ప్రత్యేక గుర్తింపు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని మండల హోదా కల్పించాలని కోరారు.వారి వినతిపై ఎమ్మెల్యే సత్యం సానుకూలంగా స్పందించారు. గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తన దృష్టిలో ఉందని, గతంలో కూడా గ్రామస్తులు ఈ విషయాన్ని పలుమార్లు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మండలాల ఏర్పాటుకు సంబంధించి నిర్ణయం తీసుకుని, అసెంబ్లీలో తీర్మానం చేసే సమయంలో గర్శకుర్తికి మండల హోదా కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గర్శకుర్తి గ్రామానికి చేనేత రంగంలో ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని చేనేత కార్మికుల నైపుణ్యాన్ని వినియోగించుకుని గర్శకుర్తిని ప్రత్యేక చేనేత హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. చేనేత కార్మికులకు మార్కెటింగ్ సౌకర్యాలు, ఆర్థిక సహాయం, ఆధునిక పరికరాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చేనేత శాఖకు సంబంధించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గర్శకుర్తికి ఆహ్వానించి, గ్రామంలోని చేనేత కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మరింత ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడం, కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, యువతను చేనేత రంగం వైపు ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.గర్శకుర్తికి మండల హోదా లభిస్తే గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనా సేవలు, మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తమ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ రాజేశం, చిప్ప చక్రపాణి, దూస రాజమౌళి, అన్నాలదాస్ శ్రీనివాస్, కొలిపాక రాజు, మల్లికార్జున్‌తో పాటు గర్శకుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్న ధర్మపురి ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించి తదనంతరము పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను వితరణ చేసి ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేలా ప్రతి పౌరుడు ఈ దేశం కోసం కృషి చేయాలని తెలపడం జరిగింది . ఈ దేశం అభివృద్ధి చెందుతుంటే విదేశీ శక్తులు ఈ దేశ యువతపై విషం చిమ్ముతూ ఈ దేశంలో ఐక్యతను దెబ్బతీయడానికి నానారకాలుగా ప్రయత్నిస్తున్నారు వారి కుటిల ప్రయత్నాలను భారత యువత అడ్డుకొని ఈ దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరడం జరిగింది ఎందరో మహానుభావులు వారి యొక్క ప్రాణత్యాగాలతో నిర్మితమైన భారతావని సుసంపన్నంగా అభివృద్ధి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేలా దేశ ప్రజలందరూ పాటుపడాలని నేడు విదేశాలలో భారత పతాకం రెపరెపలాడుతూ భారతీయ యువకులకు గౌరవం దక్కుతుంది అంటే అది మోడీ గారు చేసిన ఘనతే ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి వ్యక్తి ఘనంగా జరుపుకొని వారి ఇళ్లపై త్రివర్ణ జెండాని ఎగరవేసి జాతీయతను చాటుకోవాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్ వేముల మౌనిక రాము తోపారపు ప్రశాంతి సురేష్ కునారపు మానస పట్టణ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్ ఉపాధ్యక్షులు అల్లే నరసయ్య కడార్ల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి సురతాని భాగ్యలక్ష్మి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసం రమ నాయకులు సామల సతీష్ సింగని సతీష్ చందా రమేష్ రాజీవ్ నేత కైరం సుదర్శన్ షెట్కర్ విటల్ అందే శంకర్ సుమన్ పల్లికొండ నరేష్ శేఖర్ గోపి రాము శంకర్ తదితరులు పాల్గొన్నారు

# నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం




ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' (చీవీదీూ) 100 వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వినూత్న కార్యక్రమాలు వేగవంతంగా సాగుతున్నాయి. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక అవగాహన సదస్సులు, పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీవీదీూ అంబాసిడర్ చందా నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు, ముఖ్యంగా అల్ఫా కిడ్స్ (+వఅ ూశ్రీజూష్టు ఖఱఎం) కు డ్రాయింగ్/చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. చిన్నతనం నుంచే "డ్రగ్స్ రహిత భారత్" భావజాలాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు తమ ప్రతిభతో తయారు చేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా పిల్లలు వేసిన వర్ణచిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ విద్యార్థులు వేసిన చిత్రాలను పరిశీలించి, వారి సృజనాత్మకతను, సామాజిక స్పృహను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజాన్ని పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రధానమంత్రి చేపట్టిన 100 వారాల ప్రణాళిక ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. చిన్నారులలో చిన్నప్పటి నుంచే ఇలాంటి అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తులో నషా ముక్త్ భారత్ సాధన సులువవుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చీవీదీూ అంబాసిడర్ చందా నాగరాజు కృషిని హెచ్‌ఎమ్ గంగాధర్ కొనియాడారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ



ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాలలో ఘనంగా తిరంగా ర్యాలీభారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక టౌన్ హాల్ నుండి తాసిల్ చౌరస్తా వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ఙ ష్ట్ర ఖ అ జూ ఖ శ్రీ ూబతీఖుఅుతీఖుఖుఅు గారు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ రాచకొండ యాదగిరి బాబు గారుతో కలిసి బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ఏ పాల్గొన్నారు. జాతీయ జెండా స్ఫూర్తితో దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ ఈ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాడీ ఫ్రీజర్ నుఅందజేత




ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 రాయికల్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కిష్టంపేట మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్ గారి తండ్రి స్మారకార్థం అల్లిపూర్ పరిసర గ్రామాల సౌకర్యం కోసం బాడీ ఫ్రీజర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారి చేతుల మీదుగా గ్రామాల అవసరాల కోసం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే లయన్స్ క్లబ్ రోటరీ క్లబ్ అత్యంత ప్రాచీన సంస్థలు. సామాజిక సేవ ద్వారానే ప్రజల్లో గుర్తింపు లభిస్తుంది. ప్రభుత్వాలే ప్రజలకు అన్నీ చేయలేవని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని కోరారు .అత్యంత ధనిక దేశాల్లో స్వచ్ఛంద సంస్థలు సేవలు అందిస్తున్నాయని అన్నారు . భారతదేశం పేద దేశమని స్వచ్ఛంద సంస్థల పాత్ర ఇక్కడ అత్యంత ఆవశ్యకం అని అన్నారు. ప్రతి ఒక్కరు వారి సంపాదనలో కొంత భాగం సేవ కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి,సర్పంచ్ గౌతమి వెంకటేష్, పాక్స్ చైర్మెన్ రాజలింగం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం ఏ ముఖీద్,జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు,గ్రామ మండల నాయకులు,సర్పంచులు,అధికారులు ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్కూరి ప్రమీలమ్మ గారి దశదినకర్మకు

## హాజరైన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




ఇంద్ర ప్రభ -- పాలకుర్తి ఆగస్టు 13 పాలకుర్తి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు స్వగృహంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తల్లి పుస్కూరి ప్రమీలమ్మ దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై, ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పుట్టిన ప్రతి జీవికి మరణం కానీ ఆత్మీయుల జ్ఞాపకాలు మాత్రం శాశ్వతం. పరమాత్మలో ఐక్యమైన పుణ్యాత్మకు భగవంతుడు శాశ్వత శాంతిని ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ అపారమైన దుఃఖాన్ని భరించే మనోధైర్యం, ఆత్మస్థైర్యం కలగాలని ప్రార్థించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ఆప్యాయతను పంచుకోవడం మనిషితనానికి నిదర్శనం. రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ అనుబంధాలను గౌరవిస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన ఎర్రబెల్లి దయాకర్ రావు . వారి వెంట జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి. బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, సీనియర్ నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, దేవరుప్పుల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,పాము శ్రీను, కడుదుల కర్ణాకర్ రెడ్డి, మహేందర్ నాయక్ , కోల నారాయణ, మామిళ్ళ శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# తపస్ సభ్యత్వ అభియాన్

ఇంద్ర ప్రభ రాయికల్ ఆగస్టు 13 తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని మండలంలోని కిష్టం పేట,కుర్మపల్లె అల్లీపూర్ ఆలూరు ఉప్పు మడుగు అయోధ్య కుమ్మరి పెల్లి, భూపతిపూర్ తదితర గ్రామాల్లోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం పి ఆర్ సి ని వెంటనే రాష్ట్ర ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు అమలు చేయాలనీ ఆరు డీఎలను వెంటనే ప్రకటించాలని , సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని,బి.ఇడి అర్హత గల యస్ జిటి ఉపాధ్యాయులకు పదోన్నతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రజినీకాంత్, జిల్లా బాధ్యులు రాపర్తి శ్రీధర్ మండల శాఖ అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్ , బి.శాంతయ్య జిల్లా మరియు మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



